ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
పేజీలు : 4 | సంపుటి : 01 | - సంచిక 163 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | ఆదివారం 15- 9 - 2024 | వెల - 2 | Digital Edition


## పోర్ట్ బ్లెయిర్ పేరు మార్పుపై పవన్



**అమరావతి:** కేంద్రపాలిత ప్రాంతం, అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్ పేరును "శ్రీ విజయపురం" గా కేంద్రప్రభుత్వం మార్పు చేసింది. ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పోర్ట్ బ్లెయిర్ పేరును కేంద్రప్రభుత్వం మార్చడం సంతోమని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్‌లో పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని పవన్ కళ్యాణ్ అన్నారు.

వందల ఏళ్ల పాటు పాశ్చాత్య దేశాల బానిసత్వ మూలాలకు నిదర్శనంగా, వలసవాద పాలనకు గుర్తుగా వారు పెట్టిన పేరును తీసేస్తూ, భారతదేశం సాధించిన విజయాలకు గుర్తుగా "శ్రీ విజయపురం" పేరు పెట్టడం ఆహ్వానించదగ్గ పరిణామమని కేంద్ర ప్రభుత్వాన్ని పవన్ కళ్యాణ్ కొనియాడారు. భావితరాలపై వలసవాద విధానాల ప్రభావం పడకుండా ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## 3 రోజుల్లో 3 డెడ్లీ యాక్సిడెంట్స్





# మరో ఎన్నికకు సిద్ధమైన ఉత్తర తెలంగాణ..

## మొదలైన హడావిడి..

త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల పై ప్రధాన పార్టీలు ఫోకస్ చేస్తున్నాయి. ఇప్పటికే ఆశావాహులు పోటి చేయడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుండడంతో.. ఆయా పార్టీల మద్దతుదారులకు ట్రై యాంగిల్ ఫైట్ నెలకోనే అవకాశం ఉంది. కొన్ని నెలల్లోనే కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ పదవి కాలం ముగియనుంది. అయితే అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి టిక్కెట్ ఇస్తుందా లేదా అనేది మాత్రం ఆసక్తిగా మారింది. కాంగ్రెస్ అధికారంలో ఉండడం, గ్రాడ్యుయేట్ సెగ్మెంట్ పరిధిలో ఆ పార్టీకి సంబందించిన ఎమ్మెల్యేలుండడంతో కలిసి వస్తుందని ఆశావాహులు భావిస్తున్నారట. దీంతో టిక్కెట్ పై ఆశలు పెరుగుతున్నాయి. అయితే కాంగ్రెస్ కొత్త వారికి అవకాశం ఇస్తుందా? లేదా జీవన్ రెడ్డికి ఛాన్స్ ఇస్తుందా అనేది స్పష్టత రావాల్సి ఉంది.

-మిగతా2లో

## 45 ఏళ్ల తర్వాత తొలిసారిగా అక్కడికి భారత ప్రధాని..



**జమ్మూకశ్మీర్..** జమ్మూకశ్మీర్ లో పదేళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. జమిలి ఎన్నికలకు అన్ని పార్టీలు తమ పూర్తి బలాన్ని ఇచ్చాయి. బీజేపీ కూడా మిషన్ 50లో నిమగ్నమై ఉంది. లోయలో కమలం వికసించాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా తర్వాత ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ కాశ్మీర్ నుంచి ఎన్నికల సందడి చేస్తున్నారు. దోడాలో ఇవాళ సెప్టెంబర్ 14న జరిగే ర్యాలీలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. జమ్ము-కాశ్మీర్ రాష్ట్రంలోని దోడా స్పోర్ట్స్ స్టేడియం చారిత్రాత్మక ఎన్నికల ప్రచార సభకు సిద్ధమైంది. నాలుగు దశాబ్దాల తర్వాత అంటే 45 ఏళ్ల తర్వాత ఓ ప్రధానమంత్రికి ఇదే తొలి ఎన్నికల ప్రచార కార్యక్రమం. 1979లో ఇందిరా గాంధీ దోడాలో ఎలక్షన్ ర్యాలీ (సభ) నిర్వహించారు. దోడా అనేక దశాబ్దాలుగా వేర్పాటువాదం, సీమాంతర ఉగ్రవాదంతో ప్రభావితమైంది. ఈ పరిస్థితుల్లో ఎన్నికల సభకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సభ జరిగే ప్రదేశాన్ని డ్రోన్లతో పర్యవేక్షిస్తారు. దీని కోసం మొత్తం కాంప్లెక్స్‌ను సీల్ చేశారు. పరిసర ప్రాంతాల్లో భద్రతను కూడా పెంచారు.

-మిగతా2లో

# నెత్తురు మరిగిన చిత్తూరు జిల్లా ఘాట్ రోడ్లు..

**చిత్తూరు:** చిత్తూరు జిల్లాలో మూడు రోజుల్లో మూడు ప్రమాదాలు అది కూడా ఘాట్‌రోడ్లలోనే జరగడం భయాందోళనలను రేకెత్తిస్తోంది. ఈనెల 12న టమాటా లోడుతో వస్తున్న కంటైనర్ లారీ.. ఘాట్ రోడ్డు మలుపులో అదుపుతప్పి ఇన్నోవా కారుపై ఒరిగి పడింది. దీంతో ఇన్నోవా కారు అణిగిపోయి అందులో ఉన్న ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. తిరుపతి జిల్లా చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని భాకరాపేట ఘాట్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. పీలేరు మీదుగా తిరుపతికి వస్తూ మార్గమధ్యంలో భాకరాపేట ఘాట్ రోడ్డు మొదటి మలుపులో అదుపు తప్పి పక్కనే ఎదురు వెళుతున్న ఇన్నోవా కారుపై ఒరిగిపోయింది. తిరుమల వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదానికి గురయ్యారు.

ఈనెల 13 అంటే.. శుక్రవారం.. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గ పరిధిలోని బంగారుపాళ్యం మండలం మొగిలి ఘాట్ వద్ద బస్సు, లారీలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఏడుగురు చనిపోయారు. మరో 30 మంది గాయపడ్డారు. చిత్తూరు వైపు నుంచి పలమనేరు వెళుతున్న ఆర్టీసీ బస్సును.. ఐరన్ లోడ్‌తో వస్తున్న లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘాట్ రోడ్డులో అతివేగంతో వచ్చిన లారీ అదుపుతప్పి డివైడర్ దాటి పక్క రోడ్డులో వస్తున్న బస్సును ఢీకొట్టింది. అనంతరం రెండు వాహనాలు మరో లారీ మీదకు దూసుకెళ్లాయి. ఈ ఘటనలో బస్సు డ్రైవర్‌తో పాటుగా ఏడుగురు చనిపోయారు. లారీలోని ఇనుప చువ్వల కింద ఇరుక్కుని కొంతమంది చనిపోయారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉంది. చికిత్స కోసం వారిని చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీంతో బాధితుల ఆక్రందనలతో ఆస్పత్రి ప్రాంగణం వద్ద ఉద్విగ్న వాతావరణం ఏర్పడింది.

-మిగతా2లో



### చైనాతో సరిహద్దు వివాదాలపై విదేశాంగ మంత్రి



ఈ గురువారం జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగిన బ్రిక్స్ సమావేశంలో కలిశారు. ఈ సమావేశంలో తూర్పు లడఖ్‌లో సరిహద్దు వివాదంపై ఇరువురు నేతల మధ్య చర్చ జరిగింది. ఈ సందర్భంగా, పరస్పర అవగాహన, విశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి, ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచే వాతావరణాన్ని సృష్టించేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. చైనాతో సరిహద్దు వివాదంపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక ప్రకటన చేశారు. చైనాతో 75 శాతం సమస్యలను పరిష్కరించుకున్నామని ఆయన చెప్పారు. జైశంకర్ ఈ ప్రకటన చేసిన మరుసటి రోజే చైనా విదేశాంగ శాఖ కూడా ఒక ప్రకటన విడుదల చేసింది. తూర్పు లడఖ్‌లోని గాల్వాన్‌తో సహా నాలుగు ప్రాంతాల నుంచి తమ సైన్యాన్ని తొలగించినట్లు చైనా తెలిపింది.

-మిగతా2లో

## నోటీసులివ్వకుండా కూల్చివేతలేంటి : హైకోర్టు సీరియస్!



తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేస్తూ తీసుకువచ్చిన జీవో 99 ను సవాల్? చేస్తూ హైదరాబాద్ నానక్? రాంగూడకు చెందిన డి.లక్ష్మి అనే మహిళ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. సంగారెడ్డి జిల్లా అమీన్?పూర్? మండలం ఐలాపూర్‌లో 19.27 ఎకరాల్లో జోక్యం చేసుకోకుండా ఆదేశాలివ్వాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోరారు. వ్యవసాయ పరికరాలు, కూలీల విశ్రాంతి కోసం నిర్మించుకున్న నిర్మాణాలను ఈ నెల 3న హైడ్రా ఎలాంటి నోటీసు ఇవ్వకుండా పోలీసు బలగాలతో వచ్చి కూల్చి వేసినట్లు న్యాయమూర్తి తెలిపారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులున్నప్పటికీ పట్టించుకోకుండా కూల్చివేతలు చేపట్టిందన్నారు. ప్రభుత్వం పరిపాలనాపరమైన చర్యల్లో భాగంగా జీవో 99 తీసుకువచ్చిందని, ఇలాంటి ఉత్తర్వులు చట్టాలకు లోబడే ఉండాలన్నారు.

ఎప్పుడూ పడని వర్షపాతం.. ఎన్నడూ చూడని వరుణ బీభత్సంతో వరదవాడగా మారిన విజయవాడలో సాధారణ పరిస్థితులు వచ్చాయి. మొన్నటివరకు వరద నీటిలో కనపడని రోడ్లు, భవనాలు.. ప్రస్తుతం నీట్‌గా మారాయి. అయితే, ఇలాంటి పరిస్థితుల్లో బుడమేరుకు మళ్లీ వరద అంటూ వదంతులు వ్యాప్తి చెందడంతో విజయాడలో కలకలం రేగింది.

ఈ వార్తలతో విజయవాడ వాసులు భయాందోళనకు గురవుతున్నారు.

వదంతులపై స్పందించిన మంత్రి నారాయణ మాట్లాడుతూ.. బుడమేరు కట్ట మళ్లీ తెగిందనడం అవాస్తవం అంటూ భరోసా ఇచ్చారు. అలాగే, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదంటూ తెలిపారు.

విజయవాడ పూర్తి సురక్షితంగా ఉందని, వదంతులు నమ్మొద్దు అంటూ మంత్రి నారాయణ తేల్చి చెప్పారు.

ఈ క్రమంలో విజయాడ కలెక్టర్ మాట్లాడుతూ.. బుడమేరు కట్టపై పుకార్లను నమ్మొద్దు అంటూ తెలిపారు.

బుడమేరుకు ఎలాంటి ముంపు ప్రమాదం లేదని, వదంతులు వ్యాప్తి చేసేవారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

## బుడమేరుపై పుకార్లు.. బెజవాడలో కలకలం..



## ఈ నెల 20న కేబినెట్ భేటీ.

తెలంగాణ రాష్ట్రంలో కీలక నిర్ణయాలు తీసుకునేందుకు ఈనెల 20న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం సెప్టెంబర్ 20న సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో జరగనుంది. కొద్ది రోజులుగా పెండింగ్‌లో ఉన్న పలు కీలక అంశాలపై రాష్ట్ర మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకోనుంది. ప్రధానంగా రేషన్ కార్డులకు సంబంధించిన విధానాలు ఖరారు చేయాలని కేబినెట్ యోచిస్తోంది. అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీలో పారదర్శకతను పెంచడానికి మార్పులు చేర్పులు చేయాలన్న ఆలోచనతో కేబినెట్ నిర్ణయం ఉండబోతున్నట్లు తెలుస్తోంది. రేషన్ కార్డులు పొందే అర్హతలపై సవరణలు చేసి, ప్రజలకు మరింత సౌలభ్యంగా అందజేయాలనే ప్రతిపాదనపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇక, హెల్త్ కార్డుల విషయంలో కూడా మంత్రి మండలి చర్చించనుంది. సాధారణ ప్రజలకు ఆరోగ్య సేవల విస్తరణను సులభతరం చేయడానికి ఆరోగ్య కార్డుల పంపిణీపై రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకోనుంది.

### హైడ్రా కోసం ఆర్డినెన్స్

ఇక హైడ్రాకు చట్టబద్ధతను తీసుకురావడానికి ఆర్డినెన్స్ ఇచ్చే అంశాలు కేబినెట్ చర్చించనున్నారు. హైడ్రా ఇప్పటి వరకు 99 జీవో ద్వారా మాత్రమే కొనసాగుతుంది. దీనికి చట్టబద్ధత కల్పించడానికి ఆర్డినెన్స్ ఇవ్వాలనే ఆలోచన చేస్తుంది రేవంత్ సర్కార్. దీంతో ఈ కేబినెట్‌లో ఆ అంశం పై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.



## 45 ఏళ్ల తర్వాత తొలిసారిగా అక్కడికి భారత ప్రధాని..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభ చీనాబ్ ప్రాంతంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు. దోడా చీనాబ్ ప్రాంతంగా ప్రసిద్ధి చెందింది. చీనాబ్ ప్రాంతంలో ఎనిమిది అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అవి- దోడా, దోడా వెస్ట్, భదర్వా, కిష్త్వార్, ఇంద్రవాల్, పదర్-నాగసేని, రాంబన్ మరియు బనిహాల్. బీజేపీ మిషన్ 50కి ఈ సీట్లన్నీ కీలకం. జమ్మూలోని మొత్తం 43 స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తోంది.

జమ్మూకశ్మీర్‌లోని 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో పోలింగ్ జరుగుతోంది. మొదటి దశ ఓటింగ్ సెప్టెంబర్ 18న, రెండో, మూడో దశ ఓటింగ్ సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న జరగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు రానున్నాయి. ఆగస్ట్ 31న జమ్మూ కాశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఎన్నికల సంఘం ప్రకటించింది. దీని తర్వాత ప్రధాని మోదీ జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

దోడా తర్వాత ప్రధాని మోదీ హర్యానాకు వెళ్లనున్నారు. కురుక్షేత్ర థీమ్ పార్క్‌లో మధ్యాహ్నం 2 గంటలకు జరిగే బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. 6 జిల్లాల నుంచి 23 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారందరికీ ఓటు వేయాలని ప్రధాని మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేయనున్నారు. ఈ సభను చారిత్రాత్మకంగా మార్చేందుకు హర్యానా బీజేపీ తన సత్తాను చాటింది. ముఖ్యమంత్రి నాయబ్ సైనీ, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, హర్యానా బీజేపీ ఇన్‌ఛార్జ్ సహా అగ్రనేతలు, మంత్రులందరూ ప్రధాని సభలో పాల్గొంటారు. హర్యానాలో హ్యాట్రిక్ విజయాలు సాధించేందుకు బీజేపీ పూర్తి బలంతో ఎన్నికల రంగంలోకి దిగింది. ప్రధానమంత్రి ర్యాలీ వల్ల గణనీయమైన ప్రభావం ఉంటుందని పార్టీ భావిస్తోంది.

## మరో ఎన్నికకు సిద్ధమైన ఉత్తర తెలంగాణ..

గతంలో కంటే పార్టీ బలం పుంజుకోవడంతో ఈసారి బలమైన అభ్యర్థికి టిక్కెట్ ఇచ్చి గెలుపించుకోవాలని భారతీయ జనతా పార్టీ ప్లాన్ చేస్తోంది. ఈసారి బీజేపీలోను ఆశావాహుల సంఖ్య ఎక్కువగానే ఉంది. ప్రధానంగా సుగుణాకర్ రావు, రంజిత్ మోహన్, జగిత్యాల మాజి మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి, బాస సత్యనారాయణ తోపాటు ఆదిలాబాద్, మెదక్, నిజామాబాదు కు చెందిన నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆశావాహులు పార్టీ టిక్కెట్ కోసం ఆశిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ లోనూ ఆశావాహులు ఎక్కువగానే ఉన్నారు. కరీంనగర్ మాజీ మేయర్ రవిందర్ సింగ్ ఇప్పటికే పోటిలో ఉన్నంటు ప్రచారం చేసుకుంటున్నారు. అదే విధంగా ప్రముఖ డాక్టర్ బీఎన్ రావు బీఆర్ఎస్ టికెట్ కోసం ప్రయత్నం చేస్తున్నారట. అయితే బీఆర్ఎస్ గెలిచే వారికి టిక్కెట్ ఇచ్చి.. వారికి సపోర్టుగా ముమ్మర ప్రచారం సాగించేలా ప్లాన్ చేస్తోందట.

ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాలను బరిలోకి నిలుపాలని ఇప్పటి నుంచే ప్లాన్ చేస్తుంటే.. ప్రముఖ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోటీకి సై అంటున్నారట. అయితే.. జాతీయ పార్టీలు టికెట్ ఇస్తే బరిలోకి దిగుతానని స్పష్టం చేస్తున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈసారి రసవత్తరంగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులకు పోటీగా.. ఇండిపెండెంట్ అభ్యర్థులు బరిలోకి దిగే అవకాశం ఉంది. మరి టిక్కెట్ ఇవ్వకపోతే సిట్టింగ్ ఎమ్మెల్సీ రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి.

ఉత్తర తెలంగాణలో ఈ ఎన్నికలు కీలకంగా మారనున్నాయి. ఇక్కడ మూడు పార్టీ లు బలంగా ఉన్నాయి. అంతేకాకుండా మూడు పార్టీల కీలక నేతలకు సవాలుగా మారనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పైచేయి సాధించగా. బీజేపీ ఎంపీ ఎన్నికల్లో ఈ ఎమ్మెల్సీ పరిధిలో నాలుగు ఎంపీ సీట్లు గెలిచి.. సత్తాను చాటింది. బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చినా.. ఎంపీ ఎన్నికల్లో ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయింది. దీంతో ఈ మూడు పార్టీలకు ఈ ఎన్నికలు కీలకంగా మారాయి.

## నెత్తురు మరిగిన చిత్తూరు జిల్లా ఘాట్ రోడ్లు..

ఇక శనివారం మరో ప్రమాదం అదే ఘాట్‌రోడ్డులో జరిగింది. శుక్రవారం ప్రమాదం జరిగిన ప్రదేశానికి అతి దగ్గర్లో కారు ప్రమాదానికి గురైంది. తిరుపతి వెళ్లొస్తున్న ఓ కుటుంబం ఈ ప్రమాదానికి బలైంది. బంగారుపాళ్యం మండలం గాజులపల్లి మొగలి ఘాట్‌కు దగ్గర్లో కారు టైరు ఒక్కసారిగా పేలడంతో డివైడర్‌కు ఢీకొట్టింది. ఇద్దరు అక్కడికక్కడే చనిపోగా.. ఐదుగురు గాయపడ్డారు. వారిలో ఓ చిన్నారి ఉంది. తిరుమలకు వచ్చి బెంగళూరుకు తిరిగి వెళుతుండగా ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిచారు.

ప్రస్తుతం సరిహద్దులో పరిస్థితి నిలకడగా ఉంది. ఫలితంగా చైనాతో భారత్ ద్వైపాక్షిక సబంధాలను మెరుగుపరచుకోడానికి అడుగులు పడుతున్నాయి.

ఈ గురువారం జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగిన బ్రిక్స్ సమావేశంలో కలిశారు. ఈ సమావేశంలో తూర్పు లడఖ్‌లో సరిహద్దు వివాదంపై ఇరువురు నేతల మధ్య చర్చ జరిగింది. ఈ సందర్భంగా, పరస్పర అవగాహన, విశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి, ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచే వాతావరణాన్ని సృష్టించేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ క్రమంలో ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు ఇరువురు నేతలు అంగీకరించారు.

అదే సమయంలో, ఈ అంశంపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్‌ను అడిగినప్పుడు, తూర్పు లడఖ్‌లో సరిహద్దు వివాదం కారణంగా రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో నెలకొన్న ప్రతిష్టంభన గురించి ప్రశ్నించగా.. నాలుగు ప్రాంతాల నుంచి ఇరు సైన్యాలు వెనక్కి వెళ్లాయని, సరిహద్దులో పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. చైనా-భారత్ సరిహద్దులోని పశ్చిమ సెక్టార్‌లో గాల్వాన్ లోయతో పాటు నాలుగు పాయింట్ల నుండి ఇరు దేశాల సైన్యాలు వెనక్కి తగ్గాయని చైనా ప్రతినిధి తెలిపారు. చైనా-భారత్ సరిహద్దులో పరిస్థితి స్థిరంగా, నియంత్రణలో ఉందన్నారు. నిజానికి, జెనీవాలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఇచ్చిన ప్రకటన తర్వాత మావో నుంచి ఈ ప్రకటన వచ్చింది.

## చైనాతో సరిహద్దు వివాదాలపై విదేశాంగ మంత్రి

**వివాదంపై జైశంకర్ ఏమన్నారు?**

చైనాతో 75 శాతం సమస్యలను పరిష్కరించుకున్నామని, అయితే సరిహద్దులో పెరుగుతున్న సైనికీకరణే పెద్ద సమస్య అని జైశంకర్ అన్నారు. ఇరువర్గాల మధ్య చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు. గాల్వాన్ లోయలో జరిగిన హింసాకాండ రెండు దేశాల మధ్య సంబంధాలను బాగా ప్రభావితం చేసిందని సూత్రీకరించారు. సంబంధాన్ని ఎలా మెరుగుపరుచుకోవాలో ఆలోచిస్తున్నామని చెప్పారు. బలగాల మోహరింపు అంశంపై పరిష్కారం ఉంటే, సంబంధాలను మెరుగుపరచుకోవడం గురించి మాట్లాడవచ్చని అన్నారు.

**మే 2020 నుండి ప్రతిష్టంభన**

తూర్పు లడఖ్‌లో సరిహద్దు వివాదంపై భారత్, చైనాల మధ్య మే 2020 నుంచి ప్రతిష్టంభన కొనసాగుతోంది. జూన్ 2020లో గాల్వాన్ లోయలో జరిగిన భీకర ఘర్షణ తర్వాత రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. నాలుగేళ్లు గడిచినా ఇంకా పరిష్కారం దొరకలేదు. ప్రతిష్టంభనను పరిష్కరించడానికి, ఇరుపక్షాల మధ్య ఇప్పటివరకు 21 పర్యాయాలు కోర్ కమాండర్ స్థాయి చర్చలు జరిగాయి. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి నెలకొనకపోతే చైనాతో సంబంధాలు మెరుగుపడే ప్రసక్తే లేదని భారత్ స్పష్టంగా చెబుతోంది. మొత్తంగా ఇరు పక్షాలు సరిహద్దుల్లోని అనేక వివాదాస్పద ప్రాంతాల నుంచి తమ దళాలను ఉపసంహరించుకున్నాయి. దీంతో సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు తొలి అడుగు పడిందని విదేశాంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# డయేరియా బాధితులను పరామర్శించిన జిల్లా కలెక్టర్.

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 14, రిపబ్లిక్ న్యూస్ ::** ఆళ్ళగడ్డ పట్టణంలోని సి.హెచ్.సి సెంటర్లో డయేరియా బారిన పడిన బాధితులను శనివారం పరామర్శించి, మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఆర్డిఓ మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఆళ్ళగడ్డ పట్టణంలో డయేరియా ప్రబలిన సద్దాం కాలనీ, అభ్యుదయ కాలనీలను సందర్శించి పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా పైపులైన్లను పరిశీలించిన అనంతరం ఆయా ప్రాంతాల్లో పారిశుధ్యం పై శ్రద్ధ వహించాలని అలాగే ప్రజలకు వేడి చేసిన గోరువెచ్చటి నీటిని తీసుకునే లేక అవగాహన కల్పించాలని పలు విషయాలపై అధికారులకు తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.



## ఈ నెల 20న కేబినెట్ భేటీ.

ఇక రైతుల సంక్షేమానికి సంబంధించి రేవంత్ సర్కార్ ప్రత్యేక పోకస్ చేయనుంది. రైతులకు మద్దతుగా చేపట్టిన రైతు భరోసా పథకంపై కేబినెట్‌లో కీలక చర్చ జరగనుంది. దీని అమలుకు సంబంధించి రోడ్ మ్యాప్ ఖరారు చేయనున్నట్లు సమాచారం. అలాగే, విద్యా రంగంలో సంస్కరణల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయదలచిన విద్యా కమిషన్, రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రైతు కమిషన్‌లపై కేబినెట్ లో చర్చ జరగనుంది.

**వరదలపై కేంద్ర సాయం కోసం తీర్మానం..**

ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదలు రాష్ట్రంలోని పలు ప్రాంతాలను దెబ్బతీశాయి. ఆ వరదల వల్ల జరిగిన నష్టాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లడానికి, సహాయం కోరుతూ తీర్మానం చేసి పంపాలని కేబినెట్ యోచిస్తోంది. ఈ వరదలు పంటలను, దెబ్బతీసి ప్రజలకు తీవ్ర నష్టం కలిగించాయి. దీంతో కేబినెట్ తీర్మానం చేసి పంపాలని యోచిస్తున్నారు. ఈ సమావేశం ద్వారా పలు కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకోబోతోంది రాష్ట్ర కేబినెట్. అయితే మంత్రి మండలి సమావేశానికి సంబంధించి అధికారిక ఎజెండా వస్తే మరింత క్లారిటీ రానుంది.

## కమల పైచేయి..!

అ మెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో ఉన్న డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్‌తో మరోమారు చర్చకు దిగేది లేదని రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ తేల్చేశారు. తామిద్దరి మధ్యా ఇటీవల జరిగిన తొలిడిబేట్‌లో కమల ఘోరంగా ఓడిపోయినందున, ఇక మరోమారు ఆమెతో చర్చ అవసరం లేదని ట్రంప్ చెబుతున్నారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యతో ఆయన కమలను ఢీకొనేందుకు భయపడిపోతున్నారని, మొఖం చాటేస్తున్నారని కొత్త విమర్శలు ఆరంభమైనాయి. ఇటీవలి ఫిలడెల్ఫియా చర్చలో కమలదే పైచేయి అని అత్యధికులు భావిస్తున్నట్టు పలు సర్వేలు చెప్పిన విషయం తెలిసిందే. ఈ చర్చ ఫలితం, ప్రభావం రేపటి ఎన్నికల ఓటింగ్ మీద ప్రత్యక్షంగా ఉంటుందో లేదో తెలియదు కానీ, ప్రధానంగా తటస్థ ఓటర్లను కమల బాగా ప్రభావితం చేయగలిగారని, ట్రంప్ వీరాభిమానులకు వ్యతిరేకత కాస్తంత తగ్గిందని విశ్లేషణలు సాగుతున్నాయి.

అధ్యక్షబరిలో ఆమెకు ఇది తొలిచర్చ. ఇరువురూ ముఖాముఖి కలుసుకోవడం కూడా ఇదే తొలిసారి. ట్రంప్‌కు ఇప్పటికే అనేకమందిని ఢీకొన్న గతానుభవం ఉన్నది. అందువల్ల, ఆయన ముందు కమల నిలువగలదా అని కొందరు అనుమానపడ్డారు. నిజానికి, ఈ చర్చ ట్రంప్%-% బైడెన్ మధ్య జరగాలి. అప్పట్లో వీరిద్దరి మధ్యా జరిగిన తొలి ప్రెసిడెన్షియల్ డిబేట్‌ను బాగా ముందుకు జరిపింది కూడా, ట్రంప్ వాగ్ధాటి ముందు బైడెన్ తప్పిజారి నిలువలేకపోయినా, సరిగ్గా ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ జరిగే మరోచర్చలో పైచేయి సాధించవచ్చుననే. కానీ, ఆ తొలిచర్చలోనే బైడెన్ ప్రవర్తన, తడబాటు, మతిమరుపు డెమోక్రాటిక్ పార్టీని భయపెట్టాయి. ట్రంప్ అసత్యాలు, అర్ధసత్యాలు, వెటకారపు వ్యాఖ్యల ముందు బైడెన్ నిలవలేకపోయారు. ట్రంప్‌ను సరిగా ఎదుర్కోలేకపోయారన్న విమర్శల నేపథ్యంలో పార్టీనుంచి ఆయనమీద ఒత్తిడిపెరిగింది. మొదట్లో కాస్తంత మొండికేసినా, ఆ తరువాత ఆయనకే అనిపించిందో, మర్యాదగా ఉండదనిపించిందో తెలియదు కానీ, ఎట్టకేలకు పక్కకు తప్పుకున్నారు. ఆయన నిష్క్రమణ పార్టీకి కొత్త ఉత్తేజాన్నిచ్చింది. కమలకు నిధుల వరదతోపాటు, మహామహులంతా వరుసపెట్టి మద్దతు నివ్వడం మొదలైంది. పార్టీ అభ్యర్థిత్వాన్ని స్వీకరిస్తూ ఆమె చేసిన ప్రసంగం కూడా చాలామందికి నచ్చింది. ఆ తరువాత ఆమె ప్రజాదరణకూడా హెచ్చినట్టు సర్వేలు తేల్చాయి.

పరోక్షంలో ట్రంప్‌ను విమర్శించడం వేరు, కీలకమైన అంశాలమీద నిర్దిష్టమైన, విలువైన, లోతైన చర్చచేస్తూ, ఆయనను నేరుగా ఢీకొనడం వేరు. ఎంతో అపారమైన అనుభవమూ, దాడిసామర్థ్యం ఉన్న ట్రంప్ ఈ చర్చలో వెనక్కుపోయారని, మాటతీరుకు తోడుగా ఆమె ముఖకవళికలు, ఆత్మవిశ్వాసం అనేకులను ఆకట్టుకున్నాయని సర్వేలు విశ్లేషిస్తున్నాయి. అమెరికా ఏవో కష్టాలు, అరిష్టాలతో బాధపడుతున్నట్టుగా ట్రంప్ వ్యాఖ్యలన్నీ ఉన్నాయని, ఇందుకు భిన్నంగా ఎంతో సానుకూల దృక్పథంతో కమల మాట్లాడారని అంటున్నారు. ఒకదశ దాటిన తరువాత ట్రంప్ ఆత్మరక్షణలో పడ్డారని, పైచేయి కోసం అసత్యాలకు తోడు అసంబద్ధమైన వ్యాఖ్యలు చేశారని, అసహనం ప్రదర్శించారని అమెరికన్ మీడియా వ్యాఖ్యానిస్తోంది. కమల పుట్టుక, మూలాల మీద దాడిచేయడం ట్రంప్‌కు కొత్తేమీ కాదు. భారతీయ మూలాలున్న ఆమెకు తండ్రి వైపునుంచి ఆఫ్రో అమెరికన్ల మద్దతు కూడా విశేషంగా దక్కుతోందని, డెబ్భైశాతం మంది ఓటర్లు ఆమె పక్షాన ఉన్నారని వార్తలు వస్తున్నాయి.



ఈ కారణంగా ఆమె ఆఫ్రో అమెరికన్ కాదని ప్రచారం చేసేందుకు ట్రంప్ ప్రయత్ని స్తుంటారు. ఆమె తండ్రిని దృష్టిలో పెట్టుకొని కాబోలు, ఈమెను మార్క్సిస్టుగా అభివర్ణిస్తుంటారు.

తొంభైనిముషాల పాటు జరిగిన ఈ చర్చలో ఇరువురూ అబార్షన్ల నుంచి యుద్ధాలవరకూ అనేక అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా ఎదురుదాడితప్ప ఈ చర్చలో వీరిద్దరూ అతిముఖ్యమైన అంశాలకు సైతం తమ పరిష్కారమేమిటో ప్రతిపాదించలేకపోయారన్న విమర్శ లేకపోలేదు. ముఖ్యంగా గాజా యుద్ధం ముగింపు విషయంలో నిర్దిష్టమైన హామీ ఏమీ లేదు. పైగా, ఇజ్రాయెల్ మీద కమల కక్షకట్టారనీ, ఆమె అధికారంలోకి వస్తే ఆ దేశానికి కష్టాలు తప్పవని వ్యాఖ్యానించడం ద్వారా ట్రంప్ యూదుశక్తిని తనవైపు తిప్పుకొనే ప్రయత్నం చేశారు. ఈ చర్చ తరువాత కమల రేటింగ్ మరికాస్తంత పెరిగింది. సర్వేల్లో ఆమె పట్ల కనిపిస్తున్న సానుకూలత అధ్యక్ష ఎన్నికల వరకూ నిలిచి, ఇంకాస్తంత పెరిగి, ఓటింగ్‌లో కూడా ప్రతిఫలిస్తుందో లేదో చూడాలి.

# ఫార్మాసిటీ భూ బాధితులకు త్వరలో ప్లాట్లు

### వాటిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
### పనుల్లో నాణ్యత కొరవడరాదు
### జిల్లా కలెక్టర్ శశాంక



**యాచారం/ కందుకూరు, :** ఫార్మాసిటీ కోసం భూములిచ్చిన రైతులందరికీ త్వరలో ప్లాట్‌లు కేటాయిస్తామని, వెంచర్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. ప్లాట్‌లలో అన్నిరకాల వసతులు కల్పించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. యుద్ధప్రాతిపదికన పనులు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వెంచర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ శశాంక శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనులు ఎక్కడ జరుగుతు న్నా యని కలెక్టర్ మ్యాప్ తెప్పించి అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పనుల్లో నాణ్యత కొరవడితే ఊపేక్షించేది లేదన్నారు. తరచూ పనులను పర్యవేక్షించాలని అధికారులకు వివరించారు. భూ బాధితులకు డ్రా పద్ధతిన ప్లాట్ కేటాయించనున్నట్లు తెలిపారు. కేటాయిం చిన ప్లాట్లలో వసతులు లేవని రైతులు ఆందోళన చెందకుండా చూడాలన్నారు. ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్లాట్ ఇవ్వడానికి బేగరికంచలో వెంచర్ ఏర్పాటు చేస్తున్నారు. వెంచర్‌లో భూగర్భడ్రైనేజీ, తాగునీటి వసతి తదితర వసుతులు యుద్ధప్రాతిపదికన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాగా రైతులకు న్యాయం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు తాంద్ర రవీందర్ కలెక్టర్‌ను కోరారు. తమ కు ప్లాట్ రాదని కొందరు ఆందోళనచెందుతున్నారని రవీందర్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాగా, ఈ వెంచర్‌లో కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేట, ఆకులమైలారం, యాచారం మండలంలోని మేడిపల్లి, నానక్‌నగర్, తాటిపర్తి, కుర్మిద్ద, మర్లకుంట తండా, కుర్మిద్ద తండాల రైతులకు ప్లాట్‌లు ఇస్తున్నారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఇబ్రహీంపట్నం ఆర్‌డీవో అనంతరెడ్డి తదితరులున్నారు.

**రోగులకు మెరుగైన సేవలందించండి**

గర్భిణులు బాలింతలకు మెరుగైన సేవలందించాలని, ఆసుపత్రుల్లో ఓపీల సంఖ్య మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శశాంక అన్నారు. యాచారంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకెలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ యాచారం ఆసుపత్రి భవనానికి తాత్కాలికంగా మరమ్మత్తులు చేయించుకోవాలని, ఇందుకు అవసరమైన అంచనాను ఇంజనీరింగ్ అధికారులతో వేయించి ఇస్తే నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. ఇక్కడ కొత్త భవనం పూర్తవడానికి మరో రెండు మూడేళ్లు పడుతుందని, అప్పటి వరకు ఉన్న భవనానికి మరమ్మతులు చేయించుకోవాలని కలెక్టర్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజును ఆదేశించారు. రోజుకు ఎంతమంది రోగులు వస్తున్నారు. ఇక్కడ అవసరమైన సేవలందని వారిని ఎక్కడకు పంపుతారని కలెక్టర్ శశాంక వైద్యులనడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు చికిత్స చేస్తున్నారా.. లేదా.. వేరే ప్రాంతానికి పంపుతారా అని కలెక్టర్ తెలుసుకున్నారు. త్వరలో చిన్నపిల్లల స్పెషలిస్టులను, ఈఎన్‌టీ వైద్యులను పంపుతామని కలెక్టర్ వెల్లడించారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీయగా ఆపరేషన్ చేయడానికి వసతులు లేవని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజు కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ వెంట ఆర్‌డీవో అనంతరెడ్డి, తహసీల్దారు అయ్యప్ప, ఆసుపత్రి సూపరింటెండ్ డాక్టర్ నవీన్, డాక్టర్ రాజ్యలక్ష్మి తదితరులున్నారు.

## 15 గంటలు.. నరకం

### గుమడ వద్ద అంతర్రాష్ట్ర రహదారిపై గోతిలో దిగబడిన లారీ స్తంభించిన ట్రాఫిక్.. నిలిచిపోయిన భారీ వాహనాలు

**కొమరాడ / జియ్యమ్మవలస, సెప్టెంబరు 14 :** పార్వతీపురం-కూనేరు అంతర్రాష్ట్ర రహదారిపై ఏర్పడిన భారీ గోతులు వాహనచోదకులకు భయంగొల్పుతున్నాయి. ఈ మార్గంలో ప్రయాణం వారికి నరకప్రాయంగా మారింది. తరచూ గోతుల్లో వాహనాలు దిగబడుతుండడంతో ట్రాఫిక్ స్తంభిస్తోంది. రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోతుండగా.. ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు కీలకమైన ఈ రోడ్డుపై గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దీంతో దారి పొడవునా భారీ గోతులతో రహదారి మరింత అధ్వానంగా మారింది. ప్రమాదాలకు నిలయంగా మారింది. దీంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. తాజాగా శుక్రవారం సాయంత్రం రాయగడ నుంచి విశాఖపట్నం వైపు వెళుతున్న ఓ లారీ గుమడ గ్రామం వద్ద అంతర్రాష్ట్ర రహదారిపై గోతిలో దిగబడింది. దీంతో భారీ వాహనాలు కిలో మీటర్ల మేర నిలిచిపోయాయి. ఎక్స్‌కవేటర్ సాయంతో లారీని తొలగించగా.. సుమారు రెండు గంటల తర్వాత రాకపోకలు సాగాయి. కాగా అర్ధరాత్రి సమయంలో మరో లారీ గోతిలో దిగబడింది. దీంతో రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు బారులు తీరగా.. సుమారు 15 గంటల పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లు కోటిపాం నుంచి ఖేర్జల మీదుగా కొమరాడ చేరుకున్నాయి. మిగతా వాహనాలు మాత్రం అక్కడే ఉండిపోయాయి. శనివారం సాయంత్రం యంత్రం సాయంతో లారీని పక్కకు తొలగించారు. దీంతో యథావిధిగా రాకపోకలు సాగగా.. వాహనదారులు ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లావాసులు కోరుతున్నారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# సేంద్రియ ఎరువులపై రైతన్నలకు అవగాహన సదస్సు



## షణ్ముఖ అగ్రిటెక్ సేంద్రియ ఎరువుల పై రైతులకు అవగాహన

**అల్లూరి సీతారామరాజు జిల్లా న్యూస్,:** రైతులు సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూమి సారవంతంగా తయారవ్వటమే కాక పంటలఅధిక దిగుబడి పేరిగి రైతన్నలు అధిక లాభాలుపొందవచ్చని షణ్ముఖ అగ్రిటెక్ సంస్థ ఈ ఏరియా రీజినల్ మేనేజర్ అర్జున్ రావు, సేల్స్ ఆఫీసర్ కోటేశ్వరరావు డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ రవీందర్ రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రావులపాలెం మండలం పోడగట్ల పల్లి గ్రామంలో రైతు సోదరులకు షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ ఆధ్వర్యంలోసేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సంస్థ రైతుసోదరులకుగత14సంవత్సరాలుగానాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. మా యొక్క ఉత్పత్తులైన

వామ్ గోల్డ్, కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్, తేజస్ ప్లస్,విశ్వజిత్, తేజల్,పసిడి-6 , విరాట్ ప్రోమ్, విరాట్ సి ఎం ఎస్ ,మోక్ష , సూష్మ పోషకాలైన తారా జింక్,శక్తి బోరాన్, భాగ్య ,భాగ్యమ్యాక్స్, సేంద్రీయ ఎరువులైన జీవనమిత్ర, కీర్తి అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన జీత్ అలాగే ఏకలవ్య వాడి అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. రైతన్నలు రసాయనిక ఎరువులు వాడటం పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో సారం తగ్గడంతో పాటు రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ విషయం భూసార పరీక్షల్లో వెల్లడైందన్నారు కావున సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడి తో



భూమిసారవంతంగాతయారవ్వడమే కాక పంట దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారన్నారు. శనివారం పోడగట్లపల్లి గ్రామం రావులపాలెం మండలం వ్యవసాయ పంట పొలాల్లో పర్యటించి రైతులకు వరి, కురగాయల పంటల పై వచ్చే చీడపీడల గురించివివరించడం జరిగిందన్నారు. కంపెనీ ఉత్పత్తులను గురించిరైతులకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో ఏరియా రీజినల్ మేనేజర్ అర్జున్ రావు సార్ ,సేల్స్ ఆఫీసర్ కోటేశ్వరరావు సార్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బీ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంగట్లో ఆడ శిశువు..

# రూ.1.90 లక్షలకు విక్రయించిన తండ్రి! పోలీసుల ఎంట్రీతో గుట్టు రట్టు

## ఆడశిశువును కన్న కొందరు తల్లిదండ్రులే అంగట్లో పశువుల మాదిరి అమ్మేసుకుంటున్నారు

**పూర్తి వివరాల్లోకి వెళ్లితే..**

గుంటూరులోని జీజీహెచ్‌లో భట్టిప్రోలుకు చెందిన మీరాబి అనే మహిళ కొద్ది రోజుల క్రితం శిశువుకు జన్మనిచ్చింది. అయితే ఆ పసికందు పురిట్లోనే మృతి చెందింది. బిడ్డ చనిపోయినప్పటికీ తల్లి మీరాబి ఆసుపత్రిలోనే చికిత్స పొందుతోంది. అయితే సోమవారం మీరాబి వద్ద మరో ఆడ శిశువు ఉండటాన్ని ఆస్పత్రి సిబ్బంది గమనించారు. ఎక్కడైనా శిశువును దొంగిలించారా? లేదంటే ఎవరివద్దైనా కొనుగోలు చేశారా అనే అనుమానం వీరిలో తలెత్తింది. దీంతో అప్రమత్తమైన జీజీహెచ్ గైనకాలజిస్ట్ ప్రొఫెసర్ జయంతి ఉన్నతాధికారుల ద్వారా ఐసీడీఎస్ అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న ఐసీడీఎస్ అధికారులు కొత్తపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు చేసి. పోలీసులు విచారణ చేపట్టగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

బాపట్ల జిల్లా చినగంజాంకు చెందిన లక్ష్మీ అనే మహిళ చీరాలలో ఆడశిశువుకు జన్మనిచ్చింది. రెండు వారాల క్రితం ఆమె వైద్యం నిమిత్తం మీరాబి పురుడు పోసుకున్న అదే గుంటూరు ప్రభుత్వా ఆసుపత్రికి వచ్చింది. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి మృతి చెందింది. దీంతో తల్లిలేకపోవడంతో పసికందు పాలకోసం అల్లాడిపోసాగింది. ఈ విషయం తెలుసుకున్న మీరాబి స్నేహితురాలు ప్రభావతి మెదడులో మెరుపలాంటి ఆలోచన వచ్చింది. వెంటనే దాన్ని అమలు చేసింది. చిన్నగంజాంకు వెళ్లి లక్ష్మి భర్త సుబ్రమణ్యంను కలిసింది. అప్పుడే తెలిసింది.. అప్పటికే లక్ష్మికి ఎనిమిది మంది సంతానం ఉన్నట్లు.

తన స్నేహితురాలి పరిస్థితి గురించి లక్ష్మి భర్త సుబ్రమణ్యంకు చెప్పి.. ఆడ శిశువును విక్రయించేందుకు అతన్ని ఒప్పించింది. అనంతరం అతనికి రూ.1.90 లక్షలు చెల్లించి అతని వద్ద ఉన్న ఆడ శిశువును కొనుగోలు చేసింది. ఆమె శిశువును తీసుకుని ఆస్పత్రికి వచ్చి మీరాబికి




అప్పగించినట్లు పోలీసుల విచారణలో తేలింది. అనధికారికంగా బిడ్డను కొనుగోలు చేయడం నేరంగా పరిగణించిన పోలీసులు మీరాబి నుంచి శిశువును స్వాధీనం చేసుకుని ఐసీడీఎస్ ఆధ్వర్యంలోని శిశు సంక్షేమ వసతి గృహ కేంద్రానికి తరలించారు.

# జేజియం ప్రేయర్ టవర్ 18వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల సెప్టెంబర్ 14 (రిపబ్లిక్ న్యూస్):**

నంద్యాల స్థానిక మూలసగరంలో ఉన్న జేజియం ప్రేయర్ టవర్ చర్చి 18వ వార్షికోత్సవంలో సందర్భంగా చర్చి పాస్టర్ డేనియల్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ జేజియం ప్రేయర్ టవర్ చర్చి 18వ వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని . అంతా మంచి జరగాలని ఆ ఏసుప్రభు కృప అందరిపై ఉండాలని ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు . అలాగే పాస్టర్లకు గాని చర్చికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చిన తెలుగుదేశం పార్టీ ముందుంటుందని మీ సమస్యలు కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అనంతరం 18వ వార్షికోత్సవ కేకును కట్ చేసి సంబరాలను ప్రారంభించారు . అనంతరం చర్చి కమిటీ సభ్యులు ఎన్ఎండి ఫిరోజ్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది . అలాగే చర్చి 18 వ వార్షికోత్సవం సందర్భంగా భోజన కార్యక్రమాన్ని ఎన్ఎండి ఫిరోజ్ గారు ప్రారంభించడం జరిగింది

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృపాకర్ , 33వ వార్డు టిడిపి ఇంచార్జ్ జోసఫ్ , జార్జ్ , శరత్ , ప్రవీణ్ , ధనరాజ్ ,



దినకర్ , మిద్దె ఉసేని , కేఎల్ దీపక్ రెడ్డి , అలీ , కామిని మల్లికార్జున , ఇసుక చాంద్ , నూనెపల్లె జేపీ , బ్యాంకు తిమ్మయ్య , గుల్లి , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**రాచర్లలిసెప్టెంబర్ 14 ( రిపబ్లిక్ న్యూస్)::-** చెట్టుకు ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన రాచర్లలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రాచర్ల కాల్వపల్లి బస్టాండ్ సమీపంలో డంపింగ్ యార్డ్ వద్ద ఎనుముల వెంకటేశ్వర్లు 40 అను వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అనారోగ్యంతో నంద్యాల వైద్యశాలలో చికిత్సలు చేయించుకుని ఇంటికి తిరిగి వస్తూ మనస్థాపానికి గురై ఉరివేసుకొని చనిపోయినట్లు తెలిసింది.మృతునికి భార్య రంగమ్మ ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.వెంకటేశ్వర్లు మృతికి గల కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సింది.



# విశాఖ కంటైనర్ టెర్మినల్‌లో అగ్నిప్రమాదం

**విశాఖపట్నం:** విశాఖ కంటైనర్ టెర్మినల్లో స్వల్ప అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే విశాఖ టెర్మినల్ అప్రమత్తమైంది. త్వరితగతిన విశాఖ పోర్టు ఫైర్ సిబ్బంది చర్యలు చేపట్టడంతో అగ్ని ప్రమాదం తప్పింది. పొగలు వ్యాప్తించిన కంటైనర్‌లోని ఒక బాక్సులో ఉన్న లిథియం బ్యాటరీలు దగ్ధమ య్యాయి. ఈ ఘటన జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆరా తీసింది. విశాఖపట్నం బీచ్ రోడ్డులోని వీసీటీపీఎల్‌లో లిథియం బ్యాటరీ కంటైనర్ లోడ్ ఘటనలో స్వల్ప ప్రమాదం జరిగింది. ఈ మేరకు విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రకటన విడుదల చేసింది. ఈరోజు



(శనివారం) మధ్యాహ్నం లిథియం బ్యాటరీ అన్‌లోడ్ చేస్తున్న సమయంలో కంటైనర్‌లోని ఒక బాక్సులో ఒక్కసారిగా పొగలు వ్యాపించాయి. పొగలు వ్యాపించడంతో సంబంధిత అధికారులు పోర్టు ఫైర్ విభాగం అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మొదట పొగ రావడంతో అప్రమత్తమైన సంబంధిత టెర్మినల్ సిబ్బంది ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. త్వరితగతిన పోర్టు ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో చర్యలు చేపట్టారు. దీంతో ఎలాంటి ప్రమాదం సంభవించలేదని పోర్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. చైనా నుంచి కోల్‌కతాకు వెళ్లాల్సిన కంటైనర్ లోడ్ గత నెల 28వ తేదీన విశాఖపట్నానికి చేరిందని పోర్టు అధికారులు తెలిపారు. ఈ ఘటన జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆరా తీసి పోర్టు అధికారులను అడిగి వివరాలు తెలుసుకుంది.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడే బాధ్యత మాది: పల్లా శ్రీనివాసరావు

**విశాఖపట్నం:** విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడే బాధ్యత తమదని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం కోరేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈరోజు(శనివారం) పల్లా శ్రీనివాసరావు విశాఖలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కృషి చేస్తామని.. అలా చేయకపోతే తాను తన పదవులకు రాజీనామా చేసి స్టీల్ ప్లాంట్ నిరాహార దీక్షలో కూర్చుంటానని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

## సీఎం చంద్రబాబు పనితనాన్ని అన్ని రాష్ట్రాలూ ప్రశంసిస్తున్నాయి..

**నెల్లూరు:** ఆంధ్రప్రదేశ్‌లో వరదలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు చూపించిన చిత్తశుద్ధిని అన్ని రాష్ట్రాల ప్రజలు, ప్రభుత్వాలు ప్రశంసిస్తున్నాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. వరదలు వచ్చినప్పుడు ఏ విధంగా స్పందించి సేవలు చేయాలో సీఎం చంద్రబాబు ఉదాహరణగా మిగిలారని ఢిల్లీలో చర్చించుకుంటున్నారని ఆయన అన్నారు. అలాంటిది మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఎన్డీయే ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏలేరు రిజర్వాయర్ మునిగి రెండు వేల ఎకరాల్లో పంటనష్టం జరగడం వాస్తవమేనని ఎమ్మెల్యే సోమిరెడ్డి వెల్లడించారు. తాజాగా వచ్చిన వరదలకు ఏలేరులో 48వేల క్యూసెక్కుల నీరు ప్రవహించిందని తెలిపారు. ఆ సమయంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చంద్రబాబు సర్కార్, అధికార యంత్రాంగం చర్యలు చేపట్టారని సోమిరెడ్డి చెప్పుకొచ్చారు. గత టీడీపీ ప్రభుత్వం 10వేల క్యూసెక్కుల సామర్థ్యం గల ఏలేరు రిజర్వాయర్‌ను 70వేల క్యూసెక్కులకు పెంచి పనులు చేపట్టిందని, కానీ ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో ఆ పనులని అటకెక్కించిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే వైసీపీ హయాంలో 17వేల క్యూసెక్కుల వరదనీరు వచ్చి కాకినాడ వరకూ మునిగిపోయిందని సోమిరెడ్డి మండిపడ్డారు.

**సెల్ఫీలా..?**

తూ.గో.జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ సీఎం జగన్ చేసిన పనులకు ప్రజలు నోరెళ్లబెట్టారని సోమిరెడ్డి చెప్పారు. ప్రజలు వరదలతో అల్లాడుతుంటే ఈయన మాత్రం కార్యకర్తలతో సెల్ఫీలు తీసుకుంటూ, టపాసులు పేల్చి సరదాగా గడిపారని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్



చేసిన పనులు చూసి స్థానిక ప్రజలు అవాక్కయ్యారని మండిపడ్డారు. పరామర్శను వైసీపీ అధినేత రాజకీయ విమర్శలు చేసేందుకు వినియోగించుకున్నారని ధ్వజమెత్తారు. జగన్‌కు కనీసం క్యూసెక్కులు, టీఎంసీలు, ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లోలకు కూడా తేడా తెలియదని ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో ఇరిగేషన్, వ్యవసాయ శాఖలను మూతేశారని మండిపడ్డారు. గత టీడీపీ పాలనలో ఇరిగేషన్ శాఖలో రూ.80వేల కోట్ల పనులు చేపట్టామని, జగన్ రూ.20వేల కోట్లు ఖర్చు పెట్టినట్లు అబద్ధాలు చెప్తున్నారని ఆరోపించారు. వారి పాలనలో రికార్డింగ్ డ్యాన్స్ మాస్టర్‌ని ఇరిగేషన్ మినిస్టర్ చేశారని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు.

## యువత హరిసర్వోత్తమరావున ఆదర్శంగా తీసుకోవాలి.

### ఘనంగా ఆంధ్ర తిలక్ హరి సర్వోత్తమరావు జయంతి వేడుకలు.



**వెలుగోడు సెప్టెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్** ఆంధ్ర తిలక్ పూడిచెర్ల హరిసర్వోత్తమరావు 141వ జయంతి వేడుకలను శనివారం నాడు స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి సుమలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం ఎఫ్ ఇమ్మానియేల్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు అమీర్ హంజ, సీనియర్ పాత్రికేయులు రఘురాం యాదవ్ ,సుల్తాన్ మొహిద్దిన్ లు పాల్గొన్నారు. గాడిచర్ల హరిసర్వోత్తమరావు విగ్రహానికి పూలమానాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1927 ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో రాయలసీమ సంద్యాల నుండి మొట్టమొదటి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు అన్నారు.1930లో గ్రంథాల ఉద్యమాన్ని ఆయన ప్రారంభించారన్నారు.1934 సంవత్సరం నుండి గ్రంథాల సంస్థల జీవితకాల అధ్యక్షులుగా కొనసాగారన్నారు .వయోజన విద్యా కోసం నిరంతర కృషిచేసి వయోజన పితామహ గా పేరుపొందారున్నారు.అదేవిధంగా దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి ఆంధ్ర తిలక్ గా ప్రసిద్ధి చెందారన్నారు.దేశంలోని వారందరికీ విద్యను అందించి వారిని అభివృద్ధి పరచాలన్నదే ఆయన ముఖ్య ఉద్దేశం అన్నారు.గ్రంథాలయ ల ఏర్పాటు కోసం నిరంతర కృషి చేసి గ్రంథాల ఏర్పాటులో ప్రముఖ పాత్ర వహించారన్నారు.మేధావి అయిన హరి సర్వోత్తమరావు స్వరాజ్ స్వతంత్ర పత్రిక నడపడం తో పాటు, గొప్ప సంపాదకీడుగా పేరు పొందార న్నారు.స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారు ఆయనను జైలులో పెట్టిన సమయంలో అనేక రచనలు రచించారన్నారు. స్వతంత్ర సమరంలో ఆంధ్ర రాష్ట్రం నుండి మొట్టమొదటి రాజకీయ ఖైదీగా జైలు శిక్ష అనుభవించారన్నారు.ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు పాటు, ప్రత్యేక సమైక్యాంధ్ర కూడా ఆయన కాలంలోనే ఏర్పడ్డాయి అన్నారు. ఆయన రాష్ట్రానికి అందించిన సేవలను ఆదర్శంగా నేటి విద్యార్థులు, యువతముందుకెళ్లాలన్నారు. ఈ జయంతి వేడుకల్లో పాత్రికేయులు రాము, . సాబిర్ పాఠకులు బి శంకరయ్య, సయ్యద్ ముజీబ్, లాలం శంకరయ్య, పేపర్ ఏజెంట్ శివుడు ,లిటిల్ ఏంజెల్ స్కూల్ ఉపాధ్యాయుడు నూరుల్ అమీన్, విద్యార్థిని, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ కు లక్ష రూపాయలు విరాళం అందించిన ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఆకుల నాగేష్

### నాగేశ్వర ఆయుర్వేదిక్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్,జిల్లా బీజేపీ నాయకులు ఆకుల నాగేష్



**గిద్దలూరు సెప్టెంబర్ 14 (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని నాగేశ్వర ఆయుర్వేదిక్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్,జిల్లా బీజేపీ నాయకులు డాక్టర్ ఆకుల నాగేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. గిద్దలూరు పట్టణంలో ప్రారంభించనున్న అన్న క్యాంటీన్ నిర్వహణకు తన వంతు సహకారంగా రూ. 1,00000-00 లక్ష రూపాయలు చెక్కు ద్వారా అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి జిల్లా బీజేపీ నాయకుడు నాగేష్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో రాచర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కటికె యోగానంద్,జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పుట్టా బాలకృష్ణ,జడ్పీటీసీ బుడతా మధుసూదన్,బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి,గిద్దలూరు బీజేపీ కన్వీనర్ మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్, మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ,దుత్తా బాల ఈశ్వరయ్య, గుమ్మా రాముడు, కొసనాల సుబ్బయ్య,పులి నారాయణ,పసుపులేటి కాశయ్య,సిద్ధం నరసింహులు,పుట్టా గురుమూర్తి,నాగబాలుడు మరియు బీజేపీ,జనసేన, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## రంగస్వామికి పోటెత్తిన భక్తులు



**రాచర్ల సెప్టెంబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)::-** శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నందున ఆలయానికి పోటెత్తారు భారీ వర్షాల కారణంగా గుండ్లకమ్మ ఉధృతి ప్రవాహంతో గత శనివారం ప్రత్యేక పూజలు నిలిచిపోవడంతో ఈ శనివారం భక్తుల తాకిడి అధికమైంది వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.ఆలయ పూజారులు పాండురంగ చార్యులు బృందం భక్తుల చేత పూజలు చేయించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.రెండో శనివారం సందర్భంగా స్వామివారి కల్యాణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణంలో 8 జంటలు పాల్గొన్నట్లు ఆలయ కార్యనిర్వాహకధికారి బి.రమేష్ తెలిపారు.స్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణ క్రతువు సాగించారు. కళ్యాణాన్ని భక్తులు తనివి తీర వీక్షించారు ఆలయ సిబ్బంది స్వామివారి దర్శనానికి కళ్యాణ నిర్వహణ కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా భక్తులకు సౌకర్యాలు కల్పించారు. గిద్దలూరు అటవీ శాఖ అధికారి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.రమేష్ సిబ్బంది పూజారులు తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధిత సహాయార్థం ఎమ్మెల్యే కు విరాళం అందించిన పెద్ద దేవలాపురం గ్రామ నాయకులు.




**వెలుగోడు సెప్టెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్** బండి ఆత్మకూరు మండల పెద్ద దేవులపురం గ్రామం సీనియర్ టిడిపి నాయకులు వరద బాధితుల సహాయార్థం శనివారం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి 1, 00,050/–రూపాయలను ఇవ్వడం జరిగింది. ఇందులో కృష్ణ నాయక్ 25 వేల రూపాయలను మిగతా వారందరూ కలిసి 75 వేల 50 రూపాయలను ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ కి అందించడం జరిగింది. ఈ సహాయం అందించిన వారిలో నాయకులు శివప్రసాద్ ,భాస్కర్ రెడ్డి ,రామారావు ,మిలిటరీ భాష , రంగస్వామి ,మరియు గ్రామ ప్రజలు అందరి సహకారంతో పార్టీలకు అతీతంగా తమ వంతు సాయంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణ నాయక్ ,శివప్రసాద్ ,మా భాష ,భాస్కర్ రెడ్డి టీచర్ రామారావు ,సుగాలినారాయణ నాయక్ , తత్తూరు రంగస్వామి ,తెలుగు మెంటల్ పుల్లయ్య,పెద్దినేని వెంకటేష్ ,చిట్టన్న ,గోపాల్ ,చెన్నయ్య ఉన్నారు. అదేవిధంగా బండి ఆత్మకూరు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు రూ 82000 మరియు బైరెడ్డి సుబ్బారెడ్డి 30 వేల రూపాయలు మొత్తం 1, లక్ష 12 వేల రూపాయల ఎమ్మెల్యే స్వగృహంలో అందించారు

## బాధితులకు అండగా బండి ఆత్మకూరు మండల ప్రజలు

**ప్రజల సహకారంతో ఎమ్మెల్యే బుడ్డాకు నగదు అందిస్తున్న గ్రామ నాయకులు**

**భోజనం రూ లక్ష,యర్రగుంట్ల రూ 2.30 లక్షల నగదు అందజేత**



**బండి ఆత్మకూరు,సెప్టెంబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):–** వరదల దాటికి అతలాకుతలమైన విజయవాడ వరద బాధితుల సహాయార్థం బండి ఆత్మకూరు మండల ప్రజలు తమ వంతు బాధ్యతగా వారికి తోచిన విధంగా సహాయం చేస్తూ బాధితులకు అండగా నిలుస్తున్నారు.తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో తిరిగి విరాళాలు సేకరించి వాటిని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించడం కోసం ఎమ్మెల్యే బుడ్డా రాజ శేఖర్ రెడ్డికి అందజేస్తున్నారు.ఇందులో భాగంగా శనివారం మండలంలోని భోజనం గ్రామ నాయకులు శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు బొల్లవరం మల్లేశ్వర రెడ్డి టిడిపి,జనసేన నాయకులు బాలకృష్ణ,దూదేకుల చాంద్ బాషా ఇతర నాయకులతో కలిసి ఎమ్మెల్యేకు రూ లక్ష రూపాయలు నగదు అందించారు.అలాగే ఎర్రగుంట్ల గ్రామ టిడిపి నాయకులు దూదేకుల సిద్దయ్య గ్రామ నాయకులు కార్యకర్తలతో కలిసి రూ 2.30 నగదును అందజేశారు.ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడం సంతోషకరమని ఎమ్మెల్యే అన్నారు.అలాగే మండలంలోని పలు గ్రామాల నాయకులు ఎమ్మెల్యేకు విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు సముద్రాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాన్ని కూల్చితే కుటుంబంతో పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంటానంటున్న బాధితులు

**మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ న్యాయం చేయాలని డిమాండ్**

**నంద్యాల సెప్టెంబర్ 14( రిపబ్లిక్ న్యూస్):**

**...రైతు నగర్ సమీపంలోని హైవే పై వక్ఫ్ బోర్డు స్థలాల్లో మూడు దుకాణాలు అక్రమంగా నిర్మించారని తెలుసుకున్న వక్ఫ్ బోర్డ్ అధికారులు ,టౌన్ ప్లానింగ్ అధికారులు.**

**... జేసిబి తో పడగొట్టడానికి శనివారం చేరుకున్నారు. దుకాణం యజమానులు**



పడగొడితే దుకాణం పై నుంచి కిందకి దూకుతానని తండ్రి ఐదేళ్ల చిన్నారితో యజమాని బిల్డింగ్ పైకి హల్చల్ చేశాడు..నేను సెంటు స్థలం 10. లక్ష లకు కొన్నానని. మున్సిపల్ అధికారులకు టౌన్ ప్లానింగ్ అధికారి రెజ్వాన కు. కమిషనర్ కు, మదుకు కమిషన్ ఇచ్చినట్టు ఆరోపించారు. మాకు మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ న్యాయం చేస్తాననిహామి ఇస్తే కింద కు దిగుతామని హెచ్చరించారు. పోలీసులు రంగప్రవేశం చేశారు. బాధితునికి నచ్చజెప్పి కూల్చివేతను పోస్ట్ ఫోన్ చేయడం జరిగింది.

## ఎస్సార్ బీసీ కాలవ నుండి చెరువుకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

### రైతుల కు తెలుగుదేశం ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

### పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**గడివేముల. రిపబ్లిక్న్యూస్:** మండలంలోని మంచాలకట్ట గ్రామంలో శనివారం నాడు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మంచాలకట్ట చెరువుకు ఎస్సార్ బీసీ నుండి ఎత్తిపోతల పథకాన్ని స్విచ్ ఆన్ చేసి చెరువులోకి నేటి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు మోటర్లు చెడిపోయి రిపేర్ చేపియకుండా రైతుల పట్ల నిర్లక్ష్యం వహించారని రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని టిడిపి సీనియర్ నాయకుడు మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, టిడిపి నాయకులు వంగాల మురళీధర్ రెడ్డి తన సొంత నిధులు లక్ష రూపాయలతో రెండు మోటార్లను రిపేరు చేపించడంతో శనివారం నాడు ఎస్సార్ బీసీ నుండి మంచాలకట్ట చెరువుకు నీళ్లు విడుదల చేయడంతో మంచాలకట్ట, గని, తలముడిపి గ్రామాలకు చెందిన దాదాపు మూడు వేల ఎకరాల పొలాన్ని సాగు చేసుకోవచ్చని తెలిపారు. అదనంగా రెండు మోటార్లను బిగించి సోలార్ వారితో సబ్స్టేషన్ నిర్మిస్తే మంచాలకట్ట చెరువు నుంచి పంటలను రైతులు సాగు చేసుకోవచ్చని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి కేంద్రం పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు నిర్మాణానికి సహాయ సహకార అందిస్తుందని తెలిపారు. త్వరలోనే పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని రైతులు పంటలను సాగు చేసుకోవటానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. గండిపడిన అలుగునూర్ రిజర్వాయర్ పనులను మరియు వెలగమన్ డ్యాం పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని అన్నారు. రైతులకు ఉపయోగపడే పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు పనులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. గడివేములలో బైపాస్ నిర్మాణానికి మంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. గండిపడిన అలుగనూర్ రిజర్వాయర్ పనులకు 34 కోట్ల రూపాయలతో నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. హుసేనాపురం నుండి బ్రాహ్మణపల్లె వరకు డబల్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని బ్రాహ్మణపల్లి నుండి గడివేముల వరకు రోడ్డు నిర్మాణం కొరకు ప్రతిపాదన పంపించినట్లు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి తెలిపారు. వరదల సమయంలో విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని విధాలుగా ఆదుకొని సహాయ సహకారాలు అందించారని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు



కల్పిస్తున్నాడని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, వంగాల మురళీధర్ రెడ్డి, టిడిపి మండల నాయకుడు దేశం సత్యనారాయణ రెడ్డి, దేశం నారాయణరెడ్డి, పంట రామచంద్రారెడ్డి, ఎస్ ఎ రఫిక్, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కంది శ్రీనివాసులు, రాచమల్లి శ్రీనివాసులు, గణేష్ రెడ్డి, గని హర్షవర్ధన్, రాజు నాయక్, రంగస్వామి నాయక్, సర్పంచ్ మాలిక్ భాషా, గిరిబాబు, కృష్ణమాచారి, భాస్కర్ రెడ్డి, రాజారెడ్డి, పుల్లయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ బత్తుల సుభద్రమ్మ, ఒడ్డు లక్ష్మీదేవి, మాజీ ఎంపీటీసీ శిరీష, తదితరులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి..!



### గండికోట అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

**గండికోట, సెప్టెంబర్ 14 (రిపబ్లిక్ న్యూస్) :** ఈ నెల 27న గండికోట పర్యాటక కేంద్రంలో నిర్వహించే ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలకు ఎలాంటి కొరత లేకుండా. అన్ని రకాల ఏర్పాట్లను సంసిద్ధం చేసి. విజయవంతం చేయాలని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం గండికోట అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీ మీటింగ్ హాలులో. గండికోట అభివృద్ధి కమిటీ మెంబర్లతో కలిసి అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను జిల్లాలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాచుర్యం పొందిన పర్యాటక ప్రాంతమైన "గండికోట పర్యాటక కేంద్రం"లో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం నిర్ణయిం చిందన్నారు. అందులో భాగంగా గండికోట డెవెలప్మెంట్ కమిటీని ఏర్పాటు చేసి వేడుకలకు సంబంధించి ఏర్పాట్ల విధులను సంబందిత శాఖలకు కేటాయించడం జరిగిందన్నారు.పర్యాటక దినోత్సవ వేడుకల్లో భాగంగా గండికోట పర్యటక కేంద్రంలో అన్ని రకాల కనీస, మౌలిక సదుపాయలను కల్పించాలని అభివృద్ధి కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పర్యాటకుల సౌకర్యార్థం. నిర్దిష్టమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పర్యాటకుల భద్రత, సౌకర్యార్థంతో పాటు.. గండికోట పర్యాటక ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే పోలీసు భద్రతలో భాగంగా 24/7అందుబాటులో ఉన్న ఒక ఔట్ పోస్టు నిర్వహణలో ఉందన్నారు. పోలీసు, రెవెన్యూ, టూరిజం శాఖల సమన్వయంతో. పర్యాటక కేంద్రంలో పర్యాటకులకు సంతృప్తి కరమైన ఏర్పాట్లను సమకూర్చాలన్నారు.సందర్శనార్థం వచ్చే పర్యాటకులకు, వాహనాలకు ఒక నిర్దిష్ట ఎంట్రీ ఫీజును నిర్ణయించాలన్నారు. పర్యాటక కేంద్రం పరిధిలో పర్యాటకులకు విద్యుత్, తాగునీరు, టాయిలెట్లు, షెల్టర్లు తదితర కనీస సదుపాయాలైన కల్పించాలన్నారు. అలాగే. పర్యాటక కేంద్రానికి వచ్చే విజిటర్ల అవసరం కోసం అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో ఏటీఎం లను ఏర్పాటు చేయాలన్నారు.ఆర్కియాలజీ, మైన్స్ శాఖల ఆధ్వర్యంలో గండికోట గార్జ్ కు సంబందించిన జియోలాజికల్ ప్రాశస్త్యాన్ని క్లుప్తంగా వివరించేలా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. చిన్న పిల్లలకు వినోదాన్ని అందించేందుకు గండికోట పరిసరాల్లో ప్లే జోన్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే.. గండికోట మాస్క్ పరిసరాల్లో హార్స్ రైడింగ్ రూట్, సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయాలన్నారు.అంతేకాకుండా గండికోటకు అతి సమీపంలో ఉన్న మైలవరం రిజర్వాయర్, అందులోని బోటింగ్ పాయింట్ తోపాటు ఆర్కియాలజీ మ్యూజియం, నగరవనం, సాహస క్రీడలు మొదలైన వినోద విహార కార్యక్రమాలను పర్యాటకులు ఆస్వాదించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పర్యాటక దినోత్సవ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లను ఆయా శాఖలవారీగా సమీక్షించారు. అందులో భాగంగా స్థానిక రిసార్ట్స్ నిర్వాహకులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. వారికి నెలసరి యూజర్ చార్జీలు నిర్ణయించడంతో పాటు పర్యాటకులకు, భద్రతతో పాటు సంతృప్తికరంగా వసతులు కల్పించాలన్నారు.

గండికోట టూరిజం డెవెలప్మెంట్ కమిటీ నుండి. టూరిజం మేనేజర్, టికెట్ కౌంటర్ పర్సన్స్, ట్రాఫిక్ మేనేజ్ కోసం, పార్కింగ్ కంట్రొల్ కోసం, ఫస్ట్ ఎయిడ్ సెంటర్ కోసం ఒక నర్సింగ్ క్వాలిఫైడ్ పర్సన్.. ఇలా మొత్తం 9 మంది నియామకం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ఉద్యోగాలన్నీ నీడ్ బేస్డ్ ఎంప్లాయ్మెంట్ మాత్రమే అని శాశ్విత, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నియామకాలు కావని అభ్యర్థులు గుర్తించాల్సి ఉంటుందన్నారు.

**గండికోట పర్యాటక ప్రాంతాల పరిశీలన.**

అంతకుముందు.. గండికోట పరిసర ప్రాంతాల్లో రిజర్వాయర్ బ్యాక్ వాటర్ వ్యూ పాయింట్ వద్ద ఒబెరాయ్ సంస్థకు కేటాయించిన స్థలాన్ని, అక్కడ పర్యాటకులను ఆకర్షించే కొన్ని వ్యూ పాయింట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మౌలిక సదుపాయాలైన రోడ్లు, వంతెన, సీటింగ్స్ ఏర్పాటుకు అనుకూలతలను పరిశీలించారు. భవిష్యత్తులో పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా గండికోట గార్జ్ పరిసరాలను నేచురాలిటీ దెబ్బతినకుండా అందంగా తీర్చి దిద్దేందుకు చేసేందుకు అనుకూలతలనుపరిశీలించారు. అనంతరం హార్స్ కోర్ట్, గండికోట పోర్ట్, అడ్వెంచర్ అకాడమీ బిల్డింగ్ లను పరిశీలించారు.

ఈ సమావేశంలో జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు, హౌసింగ్ పీడి కృష్ణయ్య, జిల్లా టూరిజం ఆఫీసర్ సురేష్ కుమార్, జిల్లా టూరిజం మేనేజర్ రాంకుమార్, ఇరిగేషన్ ఈఈ రమేష్ (మైలవరం డ్యామ్), అన్ని శాఖల జిల్లా అధికారులు, అడ్వెంచర్ అకాడమీ నిర్వాహకులు, గండికోట గ్రామ సర్పంచ్ ఈశ్వర్, పంచాయతీ ప్రజలు, టూరిజం అభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## ఆన్సర్ డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ని ప్రారంభించిన మంత్రి



**నంద్యాల సెప్టెంబర్ 14 (రిపబ్లిక్ న్యూస్):**

నంద్యాల స్థానిక సౌజన్య ఫంక్షన్ హాల్ నందు ఆన్సర్ డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీస్ ఎగ్జిబిషన్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి , బిసి ఇందిరరెడ్డి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా హాజరై ఎగ్జిబిషన్ ని ప్రారంభించడం జరిగింది

ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అన్సర్ జువెలరీస్ చాలా నాణ్యతతో నమ్మకమైన గోల్డ్ ను డైమండ్స్ను మనకు అందిస్తుందని ఈరోజు సౌజన్య ఫంక్షన్ హాల్ లో ఇంత పెద్ద ఎగ్జిబిషన్ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరు వచ్చి ఇక్కడ ఏర్పాటు చేసిన డిజైన్స్ ను చూడాలన్నారు . మార్కెట్ తో పోల్చుకుంటే సరసమైన ధరలకే నాణ్యతతో కూడిన బంగారు ఆభరణాలు అందించడం అన్సర్ జువెలర్స్ ప్రత్యేకత అన్నారు . వెడ్డింగ్ సీజన్ సందర్భంగా సరికొత్త ఆఫర్లతో అన్సర్ జువెలరీస్ మన ముందుకు వచ్చిందని నంద్యాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో మల్లికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , గంగిశెట్టి విజయ్ కుమార్ , మునగాల విశ్వనాథ్ రెడ్డి , మిద్దె ఉసేని , కేఎల్ దీపక్ రెడ్డి , బుజ్జి , అలీ , కామిని మల్లికార్జున , నూనెపల్లె జేపీ , బ్యాంకు తిమ్మయ్య , గుల్లి , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



## స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి.

### భవిష్యత్ తరాల వారికి ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించాలి.

### జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

### బుగ్గ వంకను పరిశీలించిన కలెక్టర్

**కడప, సెప్టెంబర్,14 (రిపబ్లిక్ న్యూస్):–** స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు.శనివారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా రాజీవ్ మార్గ్ వద్ద నుండి కోటిరెడ్డి సర్కిల్ వరకు ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, కడప శాసనసభ్యులు మాధవి రెడ్డిలు సంయుక్తంగా జండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 1 వ తేదీ వరకు నిర్వహించనున్న సందర్భంగా ఈరోజు ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్నిమున్సిపాలిటీ, గ్రామపంచాయతీలలో "స్వచ్ఛతా హీ సేవా"కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం 15 రోజులపాటు జరగనున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు ఎలాంటి అలసత్వం లేకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత పై మానవహారాలు, స్వచ్ఛతా పరుగు,ర్యాలీ, మారథాన్ రన్, వర్క్ షాపులు, మొదలగు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వకార్యాలయాలు,విద్యా సంస్థలు, బహిరంగ స్థలాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ పాటించి శ్రమదానం నిర్వహించి పరిశుభ్రం చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులను, ప్రముఖులనుభాగస్వాములను చేస్తూ స్వచ్ఛతా హి సేవ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.స్వచ్ఛతా హి సేవ నిర్వహణలో ప్రజలు, విద్యార్థుల భాగస్వామ్యం ఉండాలన్నారు. సఫాయి మిత్రా సురక్ష కింద సఫాయి కర్మచారులకు సేఫ్టీ పరికరాలు అందించడం, ఆరోగ్య సదస్సులు నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే ఆ రోజు నుండి సఫారీ కర్మచారులు, గ్రీన్ అంబాసిడర్స్ వారికి ప్రతిరోజు చేయవలసిన యాక్షన్ ప్లాన్ షెడ్యూల్ ను ఇవ్వడం జరిగిందని ఆ ప్రకారం డంప్ క్లీనింగ్, స్ట్రీట్ క్లీనింగ్ చేయాలని అన్నారు. స్ట్రీట్ వెండర్స్ కి డంప్ ఏ విధంగా తొలగించాలని అవగాహన కల్పించడం, టూరిజం స్పాట్, పబ్లిక్ ప్లేసెస్, పబ్లిక్ పార్క్ ఏ ఏ రోజుల్లో చేయాలని అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గ్రీన్ అంబాసిడర్స్ కు పూర్తి అవగాహన కల్పించడం శిక్షణ కల్పించడంజరుగుతుందన్నారు. మెడికల్ క్యాంపు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించడంజరుగుతుందన్నారు. కార్యక్రమం సందర్భంగా ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడం జరుగుతుందని జిల్లావ్యాప్తంగా మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను



వేయడం జరిగిందన్నారు. అలాగే అర్బన్ పరిధి నందు మున్సిపల్ కమిషనర్ ఉంటారని అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అయితే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం విజయవంతంఅవుతుందన్నారు. వ్యక్తిగత బాధ్యతగా నిర్వహించి అందరూ కూడా చేయి చేయి కలిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భవిష్యత్ తరాల వారికి ఒక ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించాలని అన్నారు.

కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి మాట్లాడుతూ అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే అందరికీ అవగాహన చేయాలని చెప్పారు. మన ఇంటి పరిసరాలు, వీధులు, మన నగరం పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి పనిచేయాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ముందుకు రావాలన్నారు.అనంతరం కోటిరెడ్డి సర్కిల్ వద్ద స్వచ్ఛతాహి సేవ కార్యక్రమ సందర్భంగా మానవహారం చేశారు. స్వచ్ భారత్ సేవ ప్రతిజ్ఞ చేశారు.

బుగ్గ వంకను పరిశీలించిన కలెక్టర్

పట్టణం గుండా వెళ్తున్న బుగ్గ వంకను సుందరీకరిస్తామని కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. శుక్రవారం ర్యాలీ ముగిసిన అనంతరం స్థానిక నాగరాజు పేట నారాయణ కాలేజీ కి సమీపంలో ఉన్న బుగ్గ వంక బ్రిడ్జి నుండి వంకను పరిశీలించారు. ఆ ప్రాంతం అంతా ఆయన కలియతిరిగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్లో ఆపరేషన్ బుగ్గ వంక పేరుతో బుగ్గ వంకను ఆధునికరిస్తామన్నారు. అందులో ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి నీళ్లు సాఫీగా వెళ్లేటట్లు చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ రాకేష్ చంద్ర, డిఆర్డిఏ పిడి ఆనంద్ నాయక్,డిపివో ప్రభాకర్ రెడ్డి, జడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, నేతలు గోవర్ధన్ రెడ్డి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు